గాడితప్పిన పరిపాలన

- మున్సిపల్ చైర్‌పర్సన్‌పై ఏడాదిగా అవినీతి ఆరోపణలు
- అవిశ్వాసానికి మద్దతు తెలిపిన 21మంది కౌన్సిలర్లు
- సొంతపార్టీ కౌన్సిలర్ల నుంచీ వ్యతిరేకత
- కౌన్సిల్ సమావేశాలు జరగక పాలన అస్తవ్యస్తం



ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. మున్సిపాలిటీలో 24 మంది కౌన్సిలర్లకుగాను అధికార బీఆర్ఎస్ పార్టీకి 16 మంది, కాంగ్రెస్‌కు ఆరుగురు, బీజేపీకి ఇద్దరు కౌన్సిలర్లు ఉన్నారు. మున్సిపాలిటీ పగ్గాలు చేపట్టిన సంవత్సరంలోపే చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి(బీఆర్ఎస్) అవినీతికి పాల్పడ్డారని కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు ఆరోపణలు చేశారు. మెజార్టీ సభ్యుల మద్దతు చైర్‌పర్సన్‌కి ఉండటంతో అప్పట్లో ప్రతిపక్షాలు ఎంత మొత్తుకున్నా అధికారులెవ్వరూ స్పందించలేరు. అయితే అనూహ్యంగా గత సంవత్సరం మేనెలలో చైర్‌పర్సన్ స్రవంతికి వ్యతిరేకంగా సొంత పార్టీ కౌన్సిలర్లు కూడా నోరువిప్పారు. అంతేగాక జిల్లా అదనపు కలెక్టర్‌కు.. చైర్‌పర్సన్ అవినీతిపై ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్ గతేడాది మే 26న మున్సిపల్ కార్యాలయానికి వచ్చి రికార్డులను సీజ్ చేసి వెంట తీసుకెళ్లారు. ఈ వ్యవహారంతో చైర్‌పర్సన్, కౌన్సిలర్ల మధ్య అగాథం తీవ్రమైంది. ఒకరిపై ఒకరు దుమ్మెత్తుకుంటుండటంతో పరిస్థితులు చేజారిపోయాయి. చైర్‌పర్సన్‌ను సస్పెండ్ చేయాలని కౌన్సిలర్లు చేస్తున్న డిమాండ్‌తో రాజకీయ దుమారం చెలరేగింది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ పనితీరు అస్తవ్యస్తంగా మారింది. చైర్‌పర్సన్‌కు కౌన్సిలర్లు ఎవ్వరూ సహకరించకపోవడంతో అభివృద్ధి పనులకు అటంకంగా మారింది.

వెలవెలబోతున్న కౌన్సిల్ సమావేశాలు..

ప్రతినెల నిర్వహించాల్సిన కౌన్సిల్ సమావేశాలకు కౌన్సిలర్లు హాజరుకాక వెలవెలబోయాయి. దీంతో పాలనాపరమైన ఇబ్బందులు తీవ్రమయ్యాయి. చైర్‌పర్సన్ స్రవంతి, వైస్ చైర్మన్ యాదగిరి ఎవరికి వారే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటున్నారు. చైర్ పర్సన్ అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిగితే ఆమె సస్పెన్షన్ కావడం ఖాయమని కౌన్సిలర్లు కాన్ఫిడెంట్‌తో ఉన్నారు. ఈ దశలో రాష్ట్ర ప్రభుత్వం చైర్‌పర్సన్లపై అవిశ్వాసం పెట్టే కాలపరిమితిని మూడేళ్ల నుంచి నాలుగేళ్లకు పొడగిస్తూ నిర్ణయించడంతో కౌన్సిలర్లకు మింగుడుపడని పరిస్థితిలా తయారైంది. అయితే నాలుగేళ్ల పొడగింపునకు సంబంధించిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయకపోవడంతో గెజిట్ విడుదల కాలేదు. దీంతో మూడేళ్ల పుణ్యకాలం జనవరి 27తో ముగియడంతో... ఇదే అదనుగా భావించిన కౌన్సిలర్లు ఆ మరుసటి రోజు జనవరి 28న చైర్‌పర్సన్ స్రవంతిపై అవిశ్వాసం పెట్టాలని జిల్లా కలెక్టర్, సీడీఎంఏ అధికారులకు ఫిర్యాదు చేసిన సంగతి విదితమే. ఇద్దరు మినహా కాంగ్రెస్‌కు చెందిన నలుగురు, బీజేపీకి చెందిన ఇద్దరు, బీఆర్ఎస్‌కు చెందిన 15 మంది కౌన్సిలర్లు అవిశ్వాస నోటీసుకు మద్దతుగా సంతకాలు చేశారు. మరో ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాస పత్రాలపై సంతకాలు చేయనప్పటికీ చైర్ పర్సన్ స్రవంతి 30వ తేదీన నిర్వహించిన కౌన్సిల్ సమావేశానికి హాజరుకాకపోవడం గమనార్హం. చైర్‌పర్సన్‌ను ఎప్పుడు గద్దె దించాలనే ఎత్తుగడలతోనే పాలకవర్గ సభ్యులు కాలం గడిపేస్తున్నారు. ప్రజాసమస్యలపై పాలకులకు పట్టింపులేకుండా పోయింది. దీంతో గడిచిన సంవత్సర కాలంగా పారిపాలన గాడితప్పింది.

బర్తరఫ్ చేయాలి



ప్రతిపక్ష పార్టీలకు తోడు అధికార పార్టీకి చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లే చైర్‌పర్సన్ స్రవంతిపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ఈ విషయమై వెంటనే ఉన్నతాధికారులు విచారణ జరపాలి. ఆరోపణలు నిజమని తేలితే ఆమెను చైరపర్సన్ స్థానం నుంచి బర్తరఫ్ చేయాలి.

– శంకరయ్య, కౌన్సిలర్ (కాంగ్రెస్), ఇబ్రహీంపట్నం

ప్రజా విశ్వాసం కోల్పోయారు



మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారు. 21 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి అవిశ్వాస పత్రాన్ని కలెక్టర్‌కు ఇచ్చినప్పుడే ఆమె రాజీనామా చేసి ఉండాల్సింది. పూర్తి విచారణ అనంతరం ఆమెపై ఆరోపణలు వాస్తవం అని తేలడం ఖాయం.

– జగన్, 3వ వార్డు కౌన్సిలర్, ఇబ్రహీంపట్నం

అభివృద్ధి కుంటుపడింది



చైర్‌పర్సన్‌పై అవినీతి ఆరోపణలతో మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడింది. అభివృద్ధి పనులు ముందుకుసాగడంలేదు. కౌన్సిలర్ల మద్దతులేని చైర్‌పర్సన్ స్రవంతి గౌరవంగా తనకు తానే పదవి నుంచి తప్పుకోవాలి.

– శ్రీలత, 7వ వార్డు కౌన్సిలర్, ఇబ్రహీంపట్నం

కొనసాగుతున్న కంటి వెలుగు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. సోమవారం మేడిగడ్డతండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 112 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ అంబర్‌సింగ్, డాక్టర్లు పరిక్షిత్, నరేందర్, మంజులాదేవి, సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గానుగుమార్ల తండాలో..

కడ్తాల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గానుగుమార్ల తండాలో కంటివెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హంసమోత్యానాయక్, ఉప సర్పంచ్ శారద, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యా, నాయకులు శంకర్, లక్ష్మన్, పాండు, లక్పతినాయక్, కార్యదర్శి ప్రసాద్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పంటల పరిశీలన

కడ్తాల్: పంటలకు తెగుళ్లు, చీడపీడలు ఆశించకుండా రైతులు సస్యరక్షణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏడీఏ సుజాత అన్నారు. సోమవారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో ఏడీఏ సుజాతతో పాటు, వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి.. వరి, వేరుశనగ పంటలను పరిశీలించారు. ఆయా పంటల సాగు తెగుళ్లపై రైతులకు వివరించారు. అదే విధంగా వేరుశనగ సాగులో సస్యరక్షణ చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీలత, ఏఈఓ అభినవ్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

తుర్కయంజాల్: తొర్రూర్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా సప్తగిరి ఫీడర్ పరిధిలోని కొహెడ, ఉప్పరిగూడ, పరిసర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా బాలాజీనగర్, రంగానాయకుల గుట్ట ఫీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 2గంటల నుంచి సాయింత్రం 6గంటల వరకు కొహెడ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

అభివృద్ధి పనుల పరిశీలన


రోడ్డు పనులను పరిశీలిస్తున్న గోపాల్

కడ్తాల్: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎంపీటీసీల సంఘం ప్రధాన కార్యదర్శి గోపాల్ అన్నారు. మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో, ఎస్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.15లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను, రూ.5లక్షలతో నిర్మిస్తున్న గొర్రె కాపరుల భవనాన్ని సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనులకు సంబంధించి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేశ్ మాదవ్, రైతుబంధు అధ్యక్షుడు బాలకృష్ణ, వార్డు సభ్యులు, నాయకులు పవన్, మల్లేశ్,రవి, మానస, గిరి, అలివేలు, ప్రమీల, లింగం, మల్లయ్య, బీరప్ప, భిక్షపతి, పెంటాజీ, సాయి కుమార్ ఉన్నారు.

బ్రహ్మోత్సవాలకు రండి

ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రిక అందజేత


ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న నాయకులు

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కలిసి ఆలయ క్రియాశీలక కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఆహ్వానపత్రికను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగీత, రమేష్‌యాదవ్, ఆలయ అర్చకులు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, ఎంపీటీసీ అంబాజీ, అశోక్‌గుప్తా, వెంకట్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, నర్సింహ, సుదర్శన్‌రెడ్డి, భాస్కర్‌రావు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో వైఎస్సార్‌టీపీ జెండా ఎగురవేస్తాం


వైఎస్సార్‌టీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నర్సింహగౌడ్

మాడ్గుల: రానున్న అసెంబ్లీ ఎన్నికలో కల్వకుర్తి గడ్డపై వైఎస్సార్‌టీపీ జెండా ఎగురడం ఖాయమని నాగర్‌కర్నూల్ జిల్లా వైఎస్సార్‌టీపీ అధ్యక్షుడు గౌని నర్సింహగౌడ్ అన్నారు. మాడ్గులలో సోమవారం వైఎస్సార్‌టీపీ నూతన కార్యాలయాన్ని కల్వకుర్తి కోఆర్డినేటర్ చీమర్ల అర్జున్‌రెడ్డితో కలిసి నర్సింహగౌడ్ ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల వైఎస్సార్‌టీపీ నూతన అధ్యక్షుడిగా శివనాయక్‌ను నియమించారు. మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, గోపాల్‌నాయక్, చందు, వెంకట్, రాజు, దినేష్, ప్రభాకర్ రెడ్డి, శ్రీహరి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: జెడ్పీటీసీ

తలకొండపల్లి: రోడ్డు ప్రమాదంలో మృతిచెందినవారి కుటుంబాలు, క్షతగాత్రుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఆయన సోమవారం పర్యటించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన, గాయపడినవారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ట్రస్టు ద్వారా వారిని ఆదుకుంటామని భరోసా పలికారు. క్షతగాత్రులకు చికిత్సయ్యే ఖర్చుల కోసం తక్షణ సహాయంగా ట్రస్టు ద్వారా ఆర్థికసాయం అందజేశారు. వారికి అండగా ఉంటామన్నారు. ఎలాంటి సహాయం కావాలన్నా సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, యాదయ్య, నర్సింహ, సంపత్‌కుమార్, రుక్మోద్దీన్, శ్రీను, మనోహర్,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు

మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి


బండలేమూర్‌లో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

మంచాల: ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాదయాత్ర చేస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మంచాల మండలంలోని బండలేమూర్ గ్రామానికి ప్రగతి నివేదన పాదయాత్ర చేరుకుంది. బండలేమూర్ గ్రామంలో నిర్వహించిన బహిరంగ సదస్సులో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీపీ నర్మద, మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, స్థానిక నాయకులు లింగం, కిషన్‌నాయక్, ఆకారం కృష్ణ, విజయ్, సుదర్శన్, రమేష్, ఎంపీటీసీ సభ్యులు సుకన్య, అనిత, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

రేపు తైబజార్ వేలం

తలకొండపల్లి: మండల పరిధిలోని చెన్నారం మల్లప్పగుట్ట మల్లికార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 8న కొబ్బరికాయలు, లడ్డూ, పులిహోరకు సంబంధించి వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పాండయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

'బేటీ బచావో..బేటీ పడావో'పై నేడు అవగాహన

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని కల్యాణి గార్డెన్స్‌లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'బేటీ బచావో..బేటీ పడావో'పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ సక్కుబాయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ కార్యకర్తలు,మహిళలు హాజరుకావాలని ఆమె కోరారు.

ఆయుష్మాన్ భారత్‌లో చేరండి: కౌన్సిలర్ లక్ష్మణ్

ఆమనగల్లు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉదయనగర్ కాలనీలో సోమవారం ఆయుష్మాన్ భారత్ పథకంలో లబ్ధిదారుల నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ పథకంలో చేరినవారికి ప్రైవేటు, ప్రభుత్వాస్పత్రుల్లో రూ.5 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని వివరించారు. అర్హులందరూ ఆయుష్మాన్ భారత్ పథకంలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజు, కృష్ణ, లక్ష్మణ్, రమేశ్, యాదయ్య, జగన్, రవి, శ్రీను, రాజు పాల్గొన్నారు.

శివస్వాముల పడిపూజ

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌లో సోమవారం గన్నోజు రమేష్‌చారి గృహంలో శివస్వాములు పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వామి పాండు వేద మంత్రాలు చదువుతూ, శివయ్య కీర్తనలు ఆలపిస్తుండగా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. విజయ్‌కుమార్, శరత్‌కుమార్, రాజుగుప్తా, రమేష్ ఫాల్గుణ, అశోక్, గురువయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.


ఎర్రకుంట చెరువులో అక్రమ తవ్వకాలు

చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు, కూలీలు

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలోని ఎర్రకుంట చెరువులో ఒండ్రుమట్టి తవ్వకాలు నిలిపివేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ చెన్నయ్య డిమాండ్ చేశారు. మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మండల తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 529లో 47ఎకరాల విస్తీర్ణంలో ఎర్రకుంట చెరువు ఉందని.. అట్టి చెరువులో గ్రామానికి చెందిన కొందరు ప్రజాప్రతినిధుల మద్దతుతో కొంతమంది అక్రమంగా తవ్వకాలు జరిపి ఒండ్రుమట్టిని ఇటుకబట్టీల తయారీ కోసం ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని ఆరోపించారు. దీంతో చెరువు చుట్టుపక్కల భూగర్భజలాలు తగ్గడంతో పాటు వ్యవసాయ బోర్లలో నీటిమట్టం తగ్గిపోతోందని ఆరోపించారు. దీంతో పంటలు ఎండిపోయే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాకా చెరువులో నీరు తగ్గడంతో చేపలు చనిపోయే అవకాశముందని.. దీంతో మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులో ఒండ్రుమట్టి రవాణా చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో చెన్నయ్య, దైవానందం, అంజయ్య, కృష్ణయ్య, హరికిషన్, కృష్ణయ్య, ఆనంద్, రాములు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐదోరోజుకు చేరిన నిరాహార దీక్ష


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, గ్రామస్తులు

యాచారం: బొక్కల కంపెనీ మూసేయాలని డిమాండ్ చేస్తు కొత్తపల్లి గ్రామస్తులు చేపట్టిన నిరాహారదీక్ష కార్యక్రమం సోమవారంతో ఐదోరోజుకు చేరుకుంది. సోమవారం కొత్తపల్లి గ్రామస్తులు మండల కేంద్రంలోని ఎస్‌బీఐ నుంచి పాదయాత్రగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్ సుచరితకు, ఎంపీడీఓ విజయలక్ష్మికి, యాచారం సీఐ లింగయ్యకు వినతిపత్రాలు అందజేశారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుండాలు, కొత్తపల్లి సర్పంచ్ హబీబుద్దీన్, ఎంపీటీసీ సభ్యురాలు సుమతమ్మ, తక్కళ్లపల్లి సర్పంచ్ సంతోష, కొత్తపల్లి, తక్కళ్లపల్లి ఉపసర్పంచు జగన్, శ్రీశైలం, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చెన్నకేశవరెడ్డిని గెలిపిద్దాం

పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి


తుర్కయంజాల్: ప్రచారం నిర్వహిస్తున్న శ్రీపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు

తుర్కయంజాల్: పీఆర్‌టీయూ టీఎస్ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పింగలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని కొహెడ, తొర్రూర్, రాగన్నగూడ జెడ్పీహెచ్ఎస్, కమ్మగూడలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర మాజీ పత్రిక సంపాదకవర్గ సభ్యులు సంజీవరెడ్డి, హయత్‌నగర్ మండల ప్రధాన కార్యదర్శి దీన్ దయాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి సోమవారం సంఘం నాయకులతో కలిసి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు వెంకటరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ మండల అధ్యక్షుడు మద్ది కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురారి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీ



బహుమతులు అందజేస్తున్న అతిథులు

ఇబ్రహీంపట్నం: విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు లక్ష్మణ్ అన్నారు. దండుమైలారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతి విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీ నిర్వహించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి చేసి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈపోటీలో ప్రథమ బహుమతిని ధనుష్ కార్తీక్, ద్వితీయ బహుమతి చైతన్య సాధించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు జంగారెడ్డి, నర్సింహగౌడ్, హరినారాయణ్‌పాల్గొన్నారు.

దైవచింతన కలిగి ఉండాలి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి

తలకొండపల్లి: ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్‌కు చెందిన సర్పంచ్ రమేష్‌యాదవ్, ఎంపీటీసీ సునీత సుదర్శన్‌రెడ్డి, నాయకులు సోమవారం ఆమనగల్లు పట్టణంలో చైర్మన్ రాఘవేందర్‌రెడ్డిని కలిశారు. బొడ్రాయి, గ్రామ దేవతల ఉత్సవాల సహాయం అందించాలని కోరారు. రాఘవేందర్‌రెడ్డి ఐక్యతా ఫౌండేషన్ ద్వారా రూ.50,000 చెక్కును (విరాళం) అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు..

మాడ్గుల: మండలంలోని అవురుపల్లిలో సోమవారం జరిగిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి తమ ఫౌండేషన్ సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రవికిషోర్ రెడ్డి, దేవాదాయశాఖ రిటైర్డ్ ఉద్యోగి దామోదరాచారి, రంగారావు, వీరయ్యగౌడ్, గాలయ్య, నిరంజన్‌గౌడ్, గుండాలు తదితరులు పాల్గొన్నారు.

'విజ్ఞాన్' వార్షికోత్సవం


విద్యార్థుల నృత్య ప్రదర్శన

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని బాటసింగారం గ్రామంలో గల విజ్ఞాన్ మోడల్ స్కూల్ 27వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్, పాఠశాల చైర్మన్ జంగయ్యగౌడ్, ట్రెస్మా జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, కోశాధికారి మీనేందర్‌రెడ్డి, ప్రతినిధులు జగన్మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ దాసుగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు


కడ్తాల్: చెన్నకేశవస్వామి రథోత్సవంలో భక్తులు

కడ్తాల్: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున ప్రత్యేకంగా అలంకరించిన రథంపై చెన్నకేశవ స్వామివారి విగ్రహాలను అధిష్టంపజేసి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, ఉపసర్పంచ్ రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, ఆలయ అభివృద్ధి కమిటీ సంఘం నాయకులు నరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శాయిరెడ్డి, యాదయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, రాఘవేందర్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

మహమ్మాయిదేవి కల్యాణోత్సవం..

ఇబ్రహీంపట్నం రూరల్: మంగళపల్లి మహమ్మాయిదేవి కల్యాణ మహోత్సవం ఆదివారం రాత్రి కన్నుల పండవగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణం జరిగింది. సోమవారం తెల్లవారుజామున రథోత్సవం నిర్వహించారు. అమ్మవారిని రథంపై ఊరేగించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొప్పు జంగయ్య, ఆలయ ధర్మకర్త నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు కృష్ణంరాజు, మౌనిక సుధాకర్‌గౌడ్, మాజీ చైర్మన్ యాదయ్య పాల్గొన్నారు.


మంచాల: వేణుగోపాలస్వామి రథోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ఆరుట్ల గ్రామంలో..

మంచాల: మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి, రుక్మిణీ, సత్యభామ రథోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో కోలాటాలు, భక్తి పాటల మధ్య రథోత్సవం జరిగింది. కళాకారుల ఆట–పాట ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రమేష్, శ్రీనివాస్, ఉప సర్పంచ్ జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.